శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## తుఫాను నష్టాలను పరిశీలించడానికి నేడు జిల్లాకు రానున్న కేంద్ర బృందం



**నెల్లూరు అర్బన్,డిసెంబర్13,ప్రభాతవార్త** మీచౌంగ్ తుఫాను నష్టాలు పరిశీలించడానికి కేంద్ర హోమ్‌శాఖ అధికారి జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారి రాజేంద్ర రాట్ను అధ్యక్షతన వ్యవసాయ,ఆర్థిక,విద్యుత్,రవాణా,గ్రామీణ అభివృద్ధి శాఖలకు చెందిన అధికారుల బృందం గురువారం ఉదయం 11గంటలకు జిల్లాలో పర్యటించనుంది.ఈ బృందం కోవూరు నియోజకవర్గంలోని ఇనమడుగు,లేగుంటపాడు,వేగూరు ప్రాంతాల్లో దెబ్బతిన్న అరటి తోటలను పరిశీలించనున్నారు.ఇందుకూరుపేట మండలంలోని పల్లెపాడు,జగదేవిపేట,ప్రాంతాల్లో దెబ్బతిన్న ఎలక్ట్రికల్ పోల్స్,సబ్ స్టేషన్ సందర్శన,మధ్యాహ్నం 12గంటలకు కొత్తూరు ప్రాంతాల్లో దెబ్బతిన్న గృహాలు,గుడిసెలను పరిశీలించనున్నారు.మధ్యాహ్నం 12:45గంటలకు సర్వేపల్లి నియోజకవర్గంలోని ముత్తుకూరు మండలంలోని పంటపాలెంలో దెబ్బతిన్న చేపల కుంటలను పరిశీలించనున్నారు.అనంతరం మధ్యాహ్నం 12:55గంటల నుండి నిడుగుంటపాలెంలో తుఫాను దెబ్బతిన్న చేపల కుంటలను పరిశీలిస్తారు.అనంతరం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ఫోటో ఎగ్జిబిషన్ పరిశీలిస్తారు.అనంతరం మధ్యాహ్నం 2:50గంటలకువెంకటాచలం మండలంలోని పుల్లతీగలపాడు గ్రామంలో దెబ్బతిన్న కనుపూర్ కెనాల్‌ను పరిశీలిస్తారు.అనంతరం మధ్యాహ్నం 3:05గంటలకు నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని సౌత్ మోపూర్ ప్రాంతాల్లో దెబ్బతిన్న కనుపూర్ కెనాల్‌ను పరిశీలిస్తారు.మధ్యాహ్నం 3:20గంటలకు తుఫాన్ వల్ల దెబ్బతిన్న ములుముడి తాటిపర్తి రోడ్డు పరిశీలిస్తారు.కేంద్ర బృందానికి తుఫాన్ వల్ల జరిగిన నష్టాలను జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ వివరించనున్నారు.సాయంత్రం 4గంటలకు కేంద్ర బృందం నెల్లూరు నుండి బయలుదేరుతుంది.

## క్రీడా మైదానాలు పరిశీలించిన ఆర్డీఓ మలోల



**సైదాపురం, డిసెంబర్ 13, ప్రభాతవార్త** మండల కేంద్రమైన సైదాపురంలోని జిల్లా పరిషత్ హైస్కూల్, వేములచేడు గ్రామంలో ఉన్న క్రీడామైదానాలను నెల్లూరు ఆర్డీఓ మలోల బుధవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న ఆడుదాం ఆంధ్ర క్రీడలకు సంబంధించి మండలంలో ఉన్న మైదానాలను పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఎక్కువ మంది క్రీడల్లో పాల్గొనేలా అధికారులు చర్యలు తీసుకుని ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని సైదాపురం మండలంలో విజయవంతం చేయాలని తెలిపారు. క్రీడలకు సంబంధించి వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మీసాల వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహశీల్దార్ అనురాధ, పంచాయతీ కార్యదర్శి శశి ఇంద్రాని, వీఆర్వో రఘు తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాథ రథయాత్ర ట్రైల్‌రన్



**కావలి, డిసెంబరు 13 ప్రభాతవార్త** కావలి పట్టణంలో ఈ నెల 16వ తేది 8వ జగన్నాథ రథయాత్ర నిర్వహిస్తున్న సందర్భంగా బుధవారం ట్రైల్‌రన్ కార్యక్రమం జరిగింది. కావలి పట్టణ బృందావనం కాలనీ నుండి పలు వీధుల మీదుగా ట్రైల్‌రన్ సాగింది. ఈ జగన్నాథ రథయాత్రను విజయవంతం చేయాలని నెల్లూరు ఇస్కాన్ అధ్యక్షులు డాక్టర్ సుఖదేవ స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కూరపాటి మాధవరెడ్డి, నల్లూరు రవికుమార్, ఆక్వా కంపెనీ అధినేత రమేష్‌రెడ్డి, మక్కిన వెంకట సుబ్బయ్య, గోపీకృష్ణ, మాలకొండారెడ్డి, ఇస్కాన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ వర్కర్ల సమ్మెకు మద్దతు తెలిపిన జనసేన నాయకులు



**ఆత్మకూరు ,డిసెంబర్13,ప్రభాతవార్త :** అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యం నిర్వహిస్తున్న సమ్మె లో భాగంగా నిర్వహించిన నిరసన కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్ పాల్గొని మద్దతు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు తమ న్యాయమైన కోర్కెల సాధన కోసం చేస్తున్న సమ్మెకు తాము పూర్తి మద్దతు తెలుపుతున్నామన్నారు. ఈకార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కొండమూరి హజరత్తయ్య, పట్టణ సిపిఎం పట్టణ కార్యదర్శి కె.డేవిడ్‌రాజ్, జిలా్ల కౌలురైతు సంఘం రాష్ట్ర సభ్యులు లక్ష్మీపతి, సిఐటియు మండల అధ్యక్షుడు ఆత్మకూరు నాగయ్య, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మెన్ సందానిబాషా, ఐద్వా అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మమ్మ, గుల్జార్‌బేగం, సుమతి , సిపిఎం నాయకులు ఎం.నాగేంద్ర, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ ప్రధాన కార్యదర్శి పి.రాధ, కమిటీ సభ్యులు కె.రమణమ్మ, సెక్టార్ లీడర్లు ఆర్.సుప్రజ, ఎస్.విజయమ్మ, ఎ.మస్తానమ్మ, పి.పద్మావతి, జి.శ్రీదేవి, విజయమ్మ, రూతమ్మ, వెంకటరమణమ్మ, విజయభారతి, భాగ్యలక్ష్మి, ఆత్మకూరు, ఏఎసపైఊస్‌పేట, సంగం, చేజర్ల మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

## కాలువలో పడి వ్యక్తి మృతి

**అల్లూరు, డిసెంబరు 13 ప్రభాతవార్త** అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని ఎర్రపుగుంట పొలాల్లోని నీటి కాలువలో గండవరపు శ్రీనివాసులురెడ్డి (55) పడి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. అల్లూరు ఎస్ఐ శ్రీనివాసులురెడ్డి వివరాల మేరకు బుధవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో ఎర్రపుగుంట పొలాల్లోని నీటి కాలువలో ఒక వ్యక్తి పడిపోయి చనిపోయాడని సమాచారం అందుకోగానే అక్కడికి వెళ్లి పరిశీలించగా అల్లూరు రాజుల వీధికి చెందిన గండవరపు శ్రీనివాసులరెడ్డిగా గుర్తించి వారి కుటుంబ సభ్యులకు తెలియజేయడం జరిగిందని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# రాష్ట్ర అభివృద్ధే వైసీపీ లక్ష్యం



**ముత్తుకూరు,డిసెంబర్13,ప్రభాతవార్త** గత ప్రభుత్వం ఎన్నికల ముందు హడావిడిగా శంకుస్థాపన శిలపలకాలు వేసిందని,తమ ప్రభుత్వం పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవ శిలఫలకాలను ఆవిష్కరిస్తుందని రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు.బుధవారం ఉదయం ముత్తుకూరు మండలం బ్రహ్మదేవం పంచాయతీలోని గురవయ్యసాల,రంగాచార్యుల కండ్రిగ,లింగాయపాలెం,బ్రహ్మదేవం,వెడిచెర్లమిట్ట,గోవిందరెడ్డిపాలెం,మొదలైన గ్రామాల్లో సిమెంటు రోడ్లు,సైడు కాలువలు,తాగునీటి పథకం,మినరల్ వాటర్ ప్లాంటు సుమారు 5.71కోట్ల విలువైన అభివృద్ధి పనులను మంత్రి ప్రారంభోత్సవాలు చేశారు.అనంతరం పొట్టెంపాడు వద్ద 500మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల బహుళార్థక సాధక వ్యవసాయ గోడౌన్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలు కోరుతున్న అభివృద్ధి పనులే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు.వైయస్ జగన్మోహన్‌రెడ్డి జనరంజకపాలన అందస్తున్నారని,ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు నేరుగా అందుతున్నాయని తెలిపారు.20ఏళ్లుగా భూములుసాగు చేసుకుంటున్న రైతులకు పట్టాల పంపిణీ వంటి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటున్న ఘనత సీఎం జగన్మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు సబ్సిడిపై విత్తనాలు అందజేస్తున్నామని, పంటనష్టాన్ని అంచనా వేసి రైతుల ఖాతాలకు జమ చేస్తామన్నారు.అలాగే ఇళ్లలోకి నీరు చేరిన వారికి 2500 ప్రభుత్వ సహాయం,నిత్యవసర సరుకులు అందిస్తున్నట్లు చెప్పారు.సర్వేపల్లి నియోజకవర్గంలోని ప్రతి గిరిజన,మత్స్యకార కుటుంబానికి 2500 ప్రభుత్వం సహాయం అందించేందుకు చర్యలు చేపట్టామన్నరు.అనంతరం రైతులకు విత్తనాలు,పశుదాణా,గిరిజనులకు బియ్యం,నిత్యావసర సరుకులు,క్రీడాకారులకు క్రీడా పరికరాలు మంత్రి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి,వైసీపీ నాయకులు నెల్లూరు శివప్రసాద్,జడ్పిటిసి బందుల వెంకట సుబ్బయ్య,మండల కోఆప్షన్ నెంబర్ జమీలు,మండల మైనార్టీ నాయకులు అగ్ని,బషీరుదా,మవరపు శ్రీధర్‌రెడ్డి,మాజీసర్పంచ్ కట్ట సుబ్రహ్మణ్యం,పంటపాలెం సర్పంచ్ ఆలపాక సీనయ్య, వల్లం జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి ఇంధన పొందుపు వారోత్సవాలు

**నెల్లూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త-వైద్యం** ఈనెల 14నుండి 20వరకు జరగనున్న ఇంధన పొదుపు వారోత్సవాలను విజయవంతం చేయాలని ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ వి.విజయన్ కోరారు. బుధవారం స్థానిక విద్యుత్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోవు కాలంలో విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఇంధన పొదుపు చర్యల ఆవశ్యకతను వారోత్సవాల ద్వారా అవగాహన కల్పించనున్నామన్నారు. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ పొదుపు చర్యలు పాటించడం ద్వారా పరోక్షంగా ఎక్కువ విద్యుత్ పారిశ్రామిక, వ్యవసాయ రంగాలకు అందుబాటులో ఉండి తద్వారా ఉత్పత్తి పెరిగి రాష్ట్రం త్వరితగతిన అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రస్తుతం వినియోగదారులు వినియోగిస్తున్న ఉపకరణాల స్థానంలో నాణ్యమైన విద్యుత్ తక్కువగా ఉపయోగించుకునే 5 నక్షత్రం కలిగిన విద్యుత్ ఆదా ఎలా చేయాలి, తీసుకోవాల్సిన చర్యల గురించి వారోత్సవాల్లో భాగంగా ప్రతి రోజు వివిధ రూపాల్లో అవగాహన కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్స్ పాల్గొన్నారు.



# రైతులకు విత్తనాలు పంపిణీ

**నెల్లూరు అర్బన్,డిసెంబర్13,ప్రభాతవార్త** జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ శ్రీమతి ఆనం అరుణమ్మ నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 12వ డివిజన్,సౌత్ రాజుపాలెంలో చింతారెడ్డిపాలెం,సౌత్‌రాజుపాలెం,వావిలేటిపాడు గ్రామ రైతులకు విత్తనాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారిణి సత్యవేణితో కలిసి పాల్గొనడం జరిగింది.

ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ మొన్న తుఫాన్ కారణంగా నారుమళ్ళు దెబ్బతిన్న రైతాంగానికి బాసటగా నిలవాలని మన రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆదేశాలతో వ్యవసాయశాఖ అధికారులు రైతులకు విత్తనాలు పంపిణీ చేయడం జరిగుతుందన్నారు.రైతులకు అండగా నిలిచిన నెల్లూరు రూరల్ ఇన్‌చార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి,వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని రైతాంగం తరుపున ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామరైతులు,వ్యవసాయశాఖ అధికారులు,వైసీపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొనడం జరిగింది.



# రెండో రోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె

**నెల్లూరు టౌన్, డిసెంబర్ 13, ప్రభాతవార్త** అపరిష్కృతంగా తమ సమస్యలు సాధన కోరుతూ అంగన్‌వాడీలు మంగళవారం తలపెట్టిన సమ్మె బుధవారం రెండో రోజుకు చేరుకుంది. అంగన్‌వాడీలు చేస్తున్న ఈ సమ్మెకు సీఐటీయు నెల్లూరు నగర కార్యదర్శి యు.నాగేశ్వరరావు, రూరల్ కార్యదర్శి కే.కుమార్, ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ కిషోర్, ఏఎఫ్‌టీయు జిల్లా నాయకులు యానదయ్య తదితరులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయు నెల్లూరు నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు నిర్వహించిన పాదయాత్రలో అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని, అధికారంలోకి వస్తే అంగన్‌వాడీలకు వెయ్యి రూపాయలు అదనంగా సమీప రాష్ట్రంలో ఇస్తున్న దానికంటే అదనంగా ఇస్తామని హామీ ఇచ్చారని, కాని అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్లు పూర్తికావస్తున్న వారికి ఇచ్చిన హామీలు అమలు చేయలేదని ఆరోపించారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ అమలు చేయాలని, రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్ రూ.5లక్షల వరకు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్‌గా ఇవ్వాలని, మినీ అంగన్‌వాడీ సెంటర్లను ప్రధాన సెంటర్లుగా మార్చాలని వారు డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సీఐటీయు గ్రామీణ అధ్యక్షులు కొండా ప్రసాద్, గ్రామీణ మహిళ రూరల్ కార్యదర్శి షేక్ షాహినాబేగం,



ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్, అండ్ హెల్ఫర్స్ యూనియన్ నాయకురాళ్లు రజని, కామాక్షి, సంపూర్ణ, రమాదేవి, కుమారి, నాగభూషణమ్మ, ఉషా, కల్పన, హేమ, పెద్దఎత్తున జిల్లా నలుమూలల నుంచి అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

**ఐద్వా ఆధ్వర్యంలోః**

అంగన్‌వాడీలు కోరుతున్న న్యాయమైన డిమాండ్లను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని ఐద్వా నగర కార్యదర్శి కత్తి పద్మ పేర్కొన్నారు. అంగన్‌వాడీలు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరవదిక సమ్మె కారణంగా జిల్లా కేంద్రంలోని ఐసీడీఎస్ కార్యాలయం ఎదురుగా ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి అఖిల ప్రజాతంత్ర మహిళా సంఘం నగర కమిటీ తమ సంఘీభావాన్ని తెలిపింది. ఈ కార్యక్రమంలో ఐద్వా నగర అధ్యక్ష, కార్యదర్శులు సుబ్బమ్మ, కత్తి పద్మ, నగర కమిటీ సభ్యులు షేక్ షాహిన తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులను పరిశీలించిన కమిషనర్

**నెల్లూరు కార్పొరేషన్,డిసెంబర్13,ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలకసంస్థ పరిధిలోని సమస్యల పరిష్కారానికి నిర్వహించే స్పందన వేదికలో అందుకున్న కొన్ని ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు అధికారులతో కలిసి కమిషనర్ వికాస్‌మర్మత్ బుధవారం వివిధ ప్రాంతాల్లో పర్యటించారు. ముందుగా ఆస్థానిక ముత్తుకూరురోడ్డు కూడలిలోని రామలింగాపురం పరిసర ప్రాంతాల్లో రోడ్డు ఆక్రమణలు గుర్తించి వెంటనే తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు.డివిజన్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పనులను వేగవంతం చేసి వరద ప్రభావ ప్రాంతాల్లో బ్లీచింగ్,దోమల నివారణ చర్యలను చేపట్టాలని సూచించారు.స్థానిక మద్రాస్ బస్టాండ్ కూడలి కూరగాయల మార్కెట్టు పరిసర ప్రాంతాల్లో పోలీసు,నగరపాలక సంస్థ అధికారులతో కలిసి పర్యటించి,ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.రోడ్డు మార్జిన్ వ్యాపారుల విక్రయాలకు ప్రత్యేక సమయాలను మాత్రమే కేటాయించాలని,రోడ్డుపై కొంతపరిధి మేరకు వారు విక్రయాలు జరిపేలా ఆంక్షలు విధించాలని ట్రాఫిక్ పోలీసులకు కమిషనర్ సూచించారు.అనంతరం స్థానికంగా ఉన్న ఒక హోటల్ అందించిన స్పందన ఫిర్యాదును,బట్వాడీపాలెం ప్రాంతంలో నివాస గృహాల మధ్యనున్న మరో ఫిర్యాదును కమిషనర్ ప్రత్యక్షంగా పరిశీలించారు.ఫిర్యాదులకు నాణ్యమైన పరిష్కారాలను అందించి,సమస్యలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కమిషనర్ ఆదేశించారు.ఈ కార్యక్రమాల్లో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్,టౌన్ ప్లానింగ్,ఆరోగ్యశాఖ,ఫిర్యాదు దారులు పాల్గొన్నారు.



## మన ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ,ఎస్టీ వృద్దులకు దుప్పట్లు పంపిణీ



**నెల్లూరు టౌన్, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు గ్రామీణ నియోజకవర్గం గ్రామాల్లోని ఇటీవల సంభవించిన తుఫాన్ ప్రభావిత గ్రామాలలోని ఎస్సీ,ఎస్టీ వృద్దులకు మనం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం దుప్పట్లు పంపిణీ చేశారు. మన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పల్లాల శ్రీనివాసులు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పల్లాల సునీత సంయుక్త ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ మండలంలో మిచౌంగ్ తుఫాన్ కారణంగా మంచు ఎక్కువగా ఉన్నందున ఎస్సీ,ఎస్టీ వృద్దులు చలికి ఇబ్బంది పడకుండా దుప్పట్లు పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇస్నగరపాలెం, నరసింహాపుం, కొమ్మరపూడి, మొగళ్లపాలెం, మట్టెంపాడు, మన్నవరపాడు గ్రామాల్లో ఎస్సీ,ఎస్టీ వృద్దులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మన ఎమ్మార్పీఎస్ మీడియా కవరేజ్ రాష్ట్ర అధ్యక్షులు సగిలి గురవయ్య, సర్వేపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి కాకులూరి సీనయ్య, తేజ, కటారి శివ, టీపీ గూడూరు మండలం అధ్యక్షులు తాళ్లూరి పృద్వీ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమ్మెకు రైతుసంఘం మద్ధతు



**అనంతసాగరం,డిసెంబర్13,ప్రభాతవార్త :** అంగన్‌వాడీల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వంతో జరిగిన చర్చలు విఫలం కావడంతో బుధవారం అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు తమ సెంటర్లను మూసివేసి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్నారు. దానిలో భాగంగా అనంతసాగరం ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద అనంతసాగరం,మర్రిపాడు మండలాల అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు కూర్చొని నిరసన తెలియజేస్తున్నారు. ఈకార్యక్రమానికి రైతుసంఘంజిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య మద్దతు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్ర సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చమని అడుగుతున్నామే తప్ప ఎలాంటి గొంతెమ్మ కోర్కెలను కోరడం లేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని , తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని , రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ 5లక్షలు ఇవ్వాలని , మినీ అంగన్‌వాడీలను మెయిన్ అంగన్‌వాడీలుగా చేయాలని , ఐసిడిఎస్‌కు నిధులు కేటాయించాలని కోరారు. ఈకార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి అన్వర్‌బాషా, జనవిజ్ఞానవేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు వేము పెంచలయ్య, సిఐటియు మర్రిపాడు మండల కార్యదర్శి బత్తల రత్తయ్య, ఆవాజ్ మర్రిపాడు నాయకులు మహ్మద్‌గౌస్, రహంతుల్లా, మహిళా సంఘ నాయకులు శ్యామలమ్మ, జాన్సన్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్ నాయకులు నాగమణి, లక్ష్మి, వసుంధర, సునీత, నూర్జహాన్, భాగ్యమ్మ,మర్రిపాడు, అనంతసాగరం మండలాల అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

## ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి



**నెల్లూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త–వైద్యం :** జగన్ ఎన్నికలకు ముందు పాద యాత్రలో ఇచ్చిన హామీ మేరకు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని రామ్మూర్తి నగర్‌లో ఉన్న బీజేపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో శ్రీనివాసులు మాట్లాడుతూ మాట్లాడుతూ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం, మినిమం టైమ్ స్కేల్, ఉద్యోగ భద్రత కల్పిస్తానని జగన్ 2018 లో ప్రతిపక్ష నాయకుడిగా ముఖ్యమంత్రి పదవి చేపట్టడమే లక్ష్యంగా హామీలిచ్చిన నేటి ముఖ్యమంత్రి, ఆ హామీలను తుంగలో తొక్కి రాష్ట్రంలోని 2 లక్షల 25 వేల మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేదనను మిగిల్చాడన్నారు. రాష్ట్రంలో 2 లక్షల 25 వేల మంది ఉద్యోగుల్లో 95 వేల మందిని మాత్రమే ఆప్కాస్‌లో చేర్చిన జగన్ సర్కార్. మిగిలిన వారిని పట్టించుకోక పోవడంతో ఏజన్సీల చేతిలో సదరు ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బైరి అన్నారు. నెల్లూరు జిల్లాలో 5.356 మంది వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తుండగా, ఇందులో సగభాగం మున్సిపాలిటీలో పనిచేస్తూ ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. జగన్ ఇచ్చిన హామీలైన సమాన పనికి సమాన వేతనం, మినిమం టైమ్ స్కేల్, సర్వీసు రూరల్స్ రూపొందించాలి, 20 సంవత్సరాల క్రితం చేరిన వారికి ఒక సంవత్సరం క్రితం చేరిన వారికి ఒకే వేతనం ఉండకూడదు,డిమాండ్‌లను జగన్ సర్కార్ యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని, లేని పక్షంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతో కలిసి ప్రజా స్వామ్య పద్ధతిలో ఆందోళన నిర్వహిస్తామని బైరి శ్రీనివాసులు హెచ్చరించారు.

## ఇ.వి.ఎంలపై అవగాహన పెంచుకోవాలి



**కోవూరు డిసెంబర్ 13 ప్రభాతవార్త :** భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల ప్రకారం బుధవారం కోవూరులోని పలు పోలింగ్ బూత్‌లలో ఓటర్లకు ఇవిఎం మిషన్ ద్వారా ఓటు వేసే విధానం పై అవగాహనకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇవిఎం డెమానుస్ట్రేషన్ ప్రత్యేకాధికారులు విడవలూరు ఎంఇఒ అంకయ్య, ఇందుకూరుపేట ఎంఇఒ ఎం.బి సునీల్‌కుమార్‌లు ఓటర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రతి ఒక్క ఓటర్ ఈ ఇవిఎం మిషన్‌ద్వారా ఓటు ఏలా వేయాలో పూర్తి స్థాయిలో అవగాహన చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా పలువురు ఓటర్లకు ఇవిఎం ద్వారా ఓటు ఏలా వేయాలో ప్రయోత్మాకంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో కోవూరు ఎలక్షన్ డిప్యూటి తహసిల్దారు మధు,తదితరులున్నారు.

## ఆడుదాం ఆంధ్రకు సర్వం సిద్ధం



**కోవూరు, డిసెంబరు 13ప్రభాతవార్త :** కోవూరు మండలంలో ఈ నెల 15 నుంచి ప్రారంభం కానున్న ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలకు సంబంధించిన బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీహరి మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులు, ఫిజికల్ డైరెక్టర్లు, పీఈటీలతో ప్రత్యేకంగా టెలీ కాన్ఫరెన్స్‌లో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ పోటీలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. సచివాలయ స్థాయిలో ఈ పోటీలను పూర్తిస్థాయిలో విజయవంతం చేసేందుకు పంచాయతీ కార్యదర్శులు, ఫిజికల్ డైరెక్టర్లు, పీఈటీలు సచివాలయ ఉద్యోగులు సమిష్టితో విజయవంతం చేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. మొత్తం ఈ పోటీలకు సంబంధించి 9 క్రీడా మైదానాలను ఇప్పటికే ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ క్రీడలకు సంబంధించి ఇప్పటికే అన్ని సచివాలయాలకు కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి చేతుల మీదుగా క్రీడా పరికరాల కిట్లు కూడా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రహీమ్, ఎంఈవో–2 వై. చెంచులక్ష్మమ్మ, పాటూరు ఫిజికల్ డైరెక్టర్ బి. వెంకటరమణయ్య, తదితరులు ఉన్నారు.

## ఆడదాం,ఆంధ్రకు గ్రౌండ్లు పరిశీలన

**సంగం డిసెంబర్ 13 ప్రభాతవార్త :** ఆడుదాం ,ఆంధ్రకు సంబందించి ఎంపిడిఒ గోపి,ఇఒపిఆర్‌డి రమేష్‌బాబు, పిఇటి శ్రీనివాసులు గ్రౌండ్లు పరిశీలించారు. 13 సచివాలయాలకు గాను 7 గ్రౌండ్లు ఎంపిక చేసినట్లు ఎంపిడిఒ గోపి తెలిపారు.అన్నారెడ్డిపాళెం,దువ్వూరు, గాంధీజనసంఘం, మర్రిపాడు, కోరిమెర్ల, సంగం,తరుణవాయి హైస్కూల్స్‌ను ఎంపిక చేసినట్లు వారు తెలిపారు.ఈ క్రీడలు క్రీడాకారులకు,ప్రజలకు ఎంతో మానసిక ఉల్లాసాన్ని కల్పిస్తాయని అన్నారు.

## కోవూరు సీనియర్ బీజేపీ నేతలకు రైల్వే బోర్డు పదవులు



**కోవూరు, డిసెంబరు 13ప్రభాతవార్త :** కోవూరు మండలానికి సంబంధించి సీనియర్ బీజేపీ నాయకులు కందిమళ్ల వెంకటేశ్వర్లు నాయుడు, ఏటూరి మునిరత్నంలకు రైల్వే బోర్డులో ఇరువురికి నామినేట్ పదవులు లభించాయి. ఈ మేరకు బుధవారం మండల బీజేపీ అధ్యక్షుడు రఘురామయ్య ఈ నామినేటెడ్ పదవుల పత్రాన్ని పడుగుపాడు రైల్వేస్టేషన్ మాస్టర్ వెంకటేశ్వర్లుకు అందజేశారు. జిల్లా అధ్యక్షుడు సి. వంశీధర్‌రెడ్డి అభ్యర్థన మేరకు కోవూరు మండలానికి సంబంధించిన వీరిరువురికి రైల్వే బోర్డులో సభ్యులుగా నామినేషట్ పదవులు లభించాయని , ఇందుకు వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామని రఘురామయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు నగేష్, నాగేంద్ర, తదితరులు ఉన్నారు.

## బర్త్‌డే విడుకలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు



**కోవూరు, డిసెంబరు 13ప్రభాతవార్త :** కోవూరులో మంగళవారం మాజీ మంత్రి , కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి బర్త్‌డే వేడుకలను పూర్తిస్థాయిలో విజయవంతం చేసిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి తెలిపారు. కోవూరులోని రైల్వే రోడ్డులో ఉన్న పచ్చిపాల అతిథి గృహంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయనగరం నుంచి తిరుమలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మరలా రావాలని కోరుతూ పాదయాత్ర చేస్తున్న శాసనమండలి సభ్యులు రఘురామరాజుకు కోవూరులోని పార్టీ నాయకులు, కార్యకర్తలు బ్రహ్మాండమైన స్వాగతం ఏర్పాటు చేశారని, ఇందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఇదేస్ఫూర్తిని కొనసాగిస్తూ రానున్న ఎన్నికల్లో కోవూరు ఎమ్మెల్యేగా ప్రసన్నకుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేతల్కి, కోవూరు వైసీపీ నాయకులు అత్తిపల్లి అనూప్‌రెడ్డి ..సాయియశ్వంత్‌రెడ్డి , శేఖర్‌స్వామి, తదితరులు ఉన్నారు.

## క్రీడా మైదానం సిద్ధం చేసుకోవాలి



**కోవూరు, డిసెంబరు 13ప్రభాతవార్త :** కోవూరు మండలంలో ఈ నెల 15వ తేది నుంచి ప్రారంభం కానున్న ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలకు సంబంధించి ఎంపిక చేసిన క్రీడా మైదానాల్లో గురువారం లోగా అన్ని ఏర్పాటు పూర్తి చేసుకోవాలని ఎంపీడీవో శ్రీహరి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన కోవూరులో ఎంపిక చేసిన క్రీడా మైదానాలను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా పాఠశాలల్లో ఫిజికల్ డైరెక్టర్లు, పీఈటీలకు పలు సూచనలు చేశారు. సమిష్టి కృషితో ఈ పోటీలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రహీమ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, తదితరులు ఉన్నారు.

## తుఫాన్ బాధితులకు పరిహారం తక్షణమే అందించాలి




**నెల్లూరుఅర్బన్,డిసెంబర్13,ప్రభాతవార్త :** నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలో తుఫాను బాధితులకు తక్షణమే పరిహారం అందించాలని సిపిఎం నెల్లూరునగర కమిటీ ఆధ్వర్యంలో బాధితులతో కలెక్టర్ కార్యాలయం ఎదుటధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నెల్లూరునగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ నెల్లూరు సిటీ నియోజకవర్గంలో తుఫాను కారణంగా అనేక ప్రాంతాలు జలమయ మయ్యాయన్నారు. ఇల్లన్నీ నీటితో మునిగి ఆహార వస్తువులు కూడా నాశనం అయ్యాయన్నారు. నిరాశ్రయులుగా ప్రజలు సహకార శిబిరాల్లో మిగిలారని, ఒక్కరోజు మాత్రమే భోజనాలు ఏర్పాటు చేసి అధికారులు చేతులు దులుపుకున్నారని బాధితులకు ఇప్పటికీ సహకారం అందలేదన్నారు. కొంతమంది కి 2500ఇచ్చి అదే సహాయంగా చెబుతున్నారన్నారు. బాధితులందరికీ 25కేజీల బియ్యం, నిత్యావసర సరులు తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. నీట మునిగిన ఇళ్లకు 5000, పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లకు 10వేలు, పూర్తిగా దెబ్బతిన్న ఇళ్లకు 25వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నగరంలోని అన్ని రోడ్లు ధ్వంసమైయ్యాయని యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని డిమాండ్‌చేశారు. నెల్లూరు నగరంలో చెరువుల నుండి వెళ్తున్న ప్రధాన డ్రైనేజీ కాలువలు పూడికతీయాలని, అవుట్లేట్ ఏర్పాటు చేయాలని డిమాండ్‌చేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలకు ప్రతిఒక్కరూ సేవ చేసేందుకు కృషి చేయాలని, తక్షణమే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని తుఫాను బాధితులకు సహాయం చేయాలన్నారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వర్గ సభ్యులు సూర్యనారాయణ, నగర కమిటీ సభ్యులు సూర్యనారాయణ, నగర కమిటీ సభ్యులు ఆర్ శ్రీనివాసులు, ఐద్వా నగర కార్యదర్శి కత్తి పద్మ, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి బిపి నరసింహ, నగర నాయకులు మూలంప్రసాద్, ఆలంపాటి శ్రీనివాసన్‌రెడ్డి, అత్తిమూరి శ్రీనివాసులు, ఆర్ నగేష్ శివకుమార్ , సంపూర్ణమ్మ, నారాయణ, ఫయాజ్, రఫీఏమూలు తదితరులు పాల్గొన్నారు.

## 2వ రోజు అంగన్‌వాడీల సమ్మె



**కావలి, డిసెంబరు 13 ప్రభాతవార్త :** అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కావలి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద రెండో రోజైన బుధవారం సమ్మె చేపట్టారు. సమస్యల్ని పరిష్కరించే దాకా నిరవధిక సమ్మె కొనసాగుతుందని హెచ్చరికలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు గౌరవాధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి.మాల్యాద్రి, స్త్రీ విముక్తి సంఘటన జిల్లా కార్యదర్శి కె.శ్యామలలు మద్దతు ఇచ్చి మాట్లాడారు. సిఐటియు నాయకులో బోగిశెట్టి కృష్ణయ్య, యూనియన్ నాయకులు రఘురావమ్మ, సుభాషిణి, బిందు, రాధిక, శాంతికుమారి, అరుణ, పెంచలమ్మ,ధనలక్ష్మి, వజ్రమ్మ, రమణమ్మ, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

## పేదలకు దుప్పట్లు పంపిణీ చేసిన భాస్కర్‌రెడ్డి




**ఉదయగిరి,డిసెంబర్13,ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని ఇందిరానగర్ కాలనీలో ప్రజా మిత్రమండలి సంస్థ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంచే కార్యక్రమాన్ని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కనుమూరు భాస్కర్‌రెడ్డి ప్రారంభించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 30సంవత్సరాలుగా ఉదయగిరికి నాకు ఉద్యోగ రిత్యా గానీ,ఎమ్ ఆర్‌పిఎస్ నాయకులతో ఉన్న అనుబంధం కానీ విడదీయ లేనిదని తెలిపారు. ఇక్కడ ప్రజలకు ఏ కష్టం వచ్చినా తన కష్టంగా భావిస్తానని పేదప్రజలకు సేవచేయాలనే దృక్పదం తప్ప మరేవిధమైన స్వార్థపు కోణం లేదని, గత 6సంవత్సరాల నుండి ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని, మీకు ఏ విధమైన కష్టం వచ్చినా ఎమ్ ఆర్‌పిఎస్ నాయకులైనబకీర్ జాషువా, బెజవాడ గురవయ్య ద్వారా తెలియపరిస్తే తనకు తోచిన సహాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాదాపు 40కుటుంబాల వారికి చలినుండి కాపాడే నాణ్యమైన దుప్పట్లను అందజేశారు. చలికాలం చలితీవ్రతను తట్టుకునే విధంగా దుప్పట్లను అందించిన భాస్కర్‌రెడ్డికి అక్కడ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎమ్ ఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు బకీరు జాషువా, బెజవాడ గురవయ్య, అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీల కొరకు కృషిచేసిన ఎస్‌దానికి ప్రశంసాపత్రం

**ఉదయగిరి,డిసెంబర్13,ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని మసీదుల ఆధునీకరణకు కృషిచేసినందుకు గాను జిల్లా వక్స్ బోర్డు డైరెక్టర్ గడియాల్చి ఎస్‌దానికి ప్రశంసాపత్రం అందిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ముస్లిం మైనార్టీల సంక్షేమం కొరకు హర్ దిల్‌మే వైయస్సార్ హమ్‌సబ్ జగన్‌కే సాత్ అనే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ప్రతీ మసీదు, దర్గాను సందర్శించి ముస్లింల మౌళిక వసతుల కోసం కృషి చేసినందుకు రాష్ట్ర ప్రభుత్త సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి చేతులమీదుగా ప్రశంసాపత్రాన్ని అందించారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వక్స్ బోర్డు డైరెక్టర్ యస్‌దాని సంతోషం వ్యక్తపరుస్తూ తనకు ప్రశంసాపత్రం రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు,ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీపీఎస్సీ గ్రూప్-2 పరీక్షలకు ఉచిత శిక్షణ

**ఉదయగిరి,డిసెంబర్13,ప్రభాతవార్త** నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలో స్థానిక విలేకర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యునిగా పోటీ చేయనున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే గ్రూప్–2 పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న ఉదయగిరి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతి,యువకులకు గుంటూరులోని టార్గెట్ ఐఏఎస్ అకాడమి వారి సహకారంతో లైవ్‌ఆన్‌లైన్ ద్వారా ఉచిత శిక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గంలో యువతి,యువకులు జాతీయ,రాష్ట్రస్థాయి పోటీ పరీక్షల గురించి పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకుని విజయాలు సాధించాలని సూచించారు. విద్యార్థులు హైస్కూల్ స్థాయి నుండే ఉన్నత లక్ష్యాలను కలిగి ఉండాలని ఆ లక్ష్యాలను సాధించడానికి ఇష్టంగా కష్టపడాలని తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గంలో ఏదైనా డిగ్రీ చదివినా, చదువు తున్న నిరుద్యోగ యువతి యువకులకు సివిల్స్, గ్రూప్ పరీక్షల గురించి అవగాహన, శిక్షణ కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏపీపీ ఎస్సీ ద్వారా గ్రూప్–2లో 89పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసిందని తెలిపారు. ఏదైనా డిగ్రీ చదివిని ఓసి, ఆర్‌డబ్ల్యూఎస్, 42, బిసి, ఎస్సీ, ఎస్టీ, 47సంవత్సరాల వయస్సు కలిగని వారు డిసెంబర్ 21నుండి జనవరి 10వరకు ఎపిపిఎస్‌ఈ వైబ్‌సైట్లో ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఎపిపి ఎస్‌ఈ ఉద్యోగ పరీక్షలకు ఉచిత శిక్షణకు ఆసక్తి కలిగిన వారు ఉదయగిరి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తమ విద్యార్హత వివరాలతో డిసెంబర్ 27వరకు పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. గ్రూప్–2 శిక్షణా తరగతులు డిసెంబర్ 28నుండి ప్రారంభమవుతాయని, శిక్షణా సమయంలో గ్రూప్–2 పరీక్షలకు ప్రామాణికమైన మెటీరియల్ ఇవ్వబడుతుందని తెలిపారు. అభ్యర్థులు వివరాల కొరకు 9490949406 అనే నెంబర్‌కు ఫోన్ చేయాలని తెలిపారు.

## ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీసవేతనం 26వేలు కల్పించాలి



**విడవలూరు,డిసెంబర్13,ప్రభాతవార్త** 2007 నుండి జాతీయ ఉపాధి హామీ పథకంలో గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్నాం, రాష్ట్ర జగనన్న గుర్తించాలని బుధవారం స్థానిక ఎంపీడీవో శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్లు మాట్లాడుతూ 16ఏళ్ల నుండి ఫీల్డ్ లైఫ్‌లో పనిచేస్తున్నామని, సచివాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లుకు ఒక గది ఏర్పాటు చేయాలని, ప్రమాదవశాత్తు చనిపోతే 20లక్షల భీమా, అసెంబ్లీ సాక్షిగా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగనన్న చెప్పిన మాట నిలబెట్టుకోవాలని, ఫీల్డ్ అసిస్టెంట్లుకు బదిలీలు, ఎఫ్‌టిఏలుగా కనీస వేతం 26వేలు కల్పించాలని కోరారు. ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని తమకు న్యాయం చేయాలన్నారు. రాష్ట్ర ఫీల్డ్ అసిస్టెంట్లు యూనియన్ పిలుపుమేరకు ఈ నెల 18న కలెక్టరేట్లో నిర్వహించడం, అలాగే 2024జనవరి 5వ తేదీన విజయవాడలో కూడా పెద్ద ఎత్తున్న ధర్నా చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈసీ సోఫియా సుల్తాన్, ఫీల్డ్ అసిస్టెంట్లు భాషా, అల్లాబక్షు, సుధాకర్, సురేష్, పి. సురేష్, కొగోలు మస్తానయ్య, మెహన్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల నిర్వహణకు నిధులు విడుదల చేయాలి



ఆత్మకూరు,డిసెంబర్13,ప్రభాతవార్త : పాఠశాలల నిర్వహణా నిధులను విడుదల చేయా లని బుధవారం భోజన విరామ సమయంలో ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయ సంఘం నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. నాడు–నే డు, అమ్మఒడి, గోరుముద్ద, విద ఆయకానుక , ఐఎఫ్‌పి ప్యానెల్ ఏర్పాట్లు, బైజూస్ వంటి అనేక ప్రభుత్వ ప్రాధాన్యతా అంశాలను నిర్వహించడం ద్వారా అనేక కష్టనష్టాలను భరిస్తూ పాఠశాలలను నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయులకు పాఠశాలల నిర్వహణా నిధులు రెండు సంవత్సరాలుగా విడుదల చేయకపోవడం శోచనీయమని ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు సోమవరపు భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. వెంటనే నిధులు విడు దల చేయకపోతే విద్యుత్ బిల్లులు, టాయిలెట్ నిర్వహణ మొదలైన పనుల నిర్వహణ పనులు చేయడంలో ప్రధానోపాధ్యాయులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని వెంటనే నిధులు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నూతనంగా ఏర్పడిన ఆత్మకూరు డివిజన్‌లోని ప్రధానోపాధ్యా యులతోపాటు 10మండలాల ఉపాధ్యాయులుపాల్గొన్నారు. ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పెంచలయ్య, ప్రధానకార్యదర్శి బుజ్జయ్య, ఓవిఆర్, శివరాంరెడ్డి, కావాటి సురేష్, ఈసా మాలకొండయ్య, నర్సింహమూర్తి, అన్ని మండలాల ఎంఇఒలు, పాల్గొన్నారు. నెల్లూరు, కావలి, కందుకూరు డివిజన్‌లలో కూడా ప్రధానోపాధ్యాయులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు.

## కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**మర్రిపాడు,డిసెంబర్13,ప్రభాతవార్త** :కేంద్రంలోని నరేంద్రమోడి ప్రభు త్వం అట్టడుగు ప్రజల అభ్యున్నతి కో సం పలు పథకాలను ప్రవే శపెట్టిందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కంది మల్లిఖార్జునరెడ్డి కోరారు. మర్రిపాడు మండలం డిసిపల్లిలో బుధవారం సర్పంచ్ రేవూరు సుప్రజ అధ్యక్షతన ఎంపిడిఒ పి.నాగమణి ఆధ్వర్యంలో వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రామన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మల్లిఖార్జునరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకోసమే నరేంద్రమోడి తీవ్రంగా కృషి చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం అంత్యోద లక్ష్యంగా పనిచేస్తుందని 2047కల్లా ప్రతిష్టమైన భారతదేశాన్ని చేసేందుకు ఆయన కష్టపడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వానికి ప్రజలు సహకారం అందించి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఎంపిడిఒ నాగమణి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ఎంతో మంది నిరుపేదలకు ఉపయోగపడుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ కేంద్ర పథకాలపై అవగాహన కలిగి సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలవుతున్న పథకాలను వివరించారు. అనంతరం ఆయుష్మాన్ కార్డులను పంపిణీ చేశారు. పురుగుమందుల పిచికారీలో అధునాతనంగా రూపొందించిన డ్రోన్‌వినియోగాన్ని క్షేత్ర స్థాయిలో ప్రదర్శించారు. ఈకార్యక్రమంలో మండల లోని పలు శాఖల అధికారులు , సచివాలయ సిబ్బంది, వాసపైఊలంటీర్లు, నాయకులు , ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల్లో 65 వేల 857 రూపాయలు రికవరీకి ఆదేశాలు

**బిట్రగుంట, డిసెంబరు 13 ప్రభాతవార్త** బోగోలు మండలంలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో జరిగిన 6.36 కోట్లతో చేపట్టిన 1422 పనులకు గాను గ్రామ స్థాయిలో సోషల్ ఆడిట్ జరిగిన తర్వాత ప్రజావేదికలో ఆ నివేదికలపై విచారించి 65 వేల 857 రూపాయలు రికవరీకి ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారని ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు తెలిపారు.

## పొదలకూరు సి.ఐగా ఆర్ఆర్‌బాబు



**పొదలకూరు డిసెంబర్ 13 ప్రభాతవార్త** పొదలకూరు సర్కిల్ ఇనస్పెక్టర్‌గా ఆర్.రాంబాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. పొదలకూరు సిఐగా పనిచేస్తున్న సంగమేశ్వరరావు బదలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో రాంబాబు బాధ్యతలు చేపట్టారు. ఒంగోలులో పనిచేస్తున్న ఆయన బదలీపై పొదలకూరుకు వచ్చారు. ఈ సందర్భంగా పొదలకూరు ఎస్.ఐ ఇన్‌చార్జి ఎస్.ఐ మస్తానయ్య మనుబోలు ఎస్ఐ అజయ్‌కుమార్‌లు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఆయన సర్కిల్ కార్యాలయంలో విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎఎస్ఐ ముజీబ్, హెడ్‌కానిస్టేబుల్‌లు రఫీ,రసూల్,అక్తర్‌బాషా, రైటర్ సుబ్బారావు,కానిస్టేబుల్ జైరాజు,సురేష్, మాల్యాద్రి,హోంగార్డులు శీను,షరీప్, రమేష్,రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుడి అంత్యక్రియలకు ప్రభుత్వ సాయం



**బిట్రగుంట, డిసెంబరు 13 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీలోని రామస్వామిపాళెం గిరిజన కాలనీలో గత రెండు రోజుల క్రితం చౌటూరు సూలమయ్య అలియాస్ శివయ్య, పాముల మస్తాన్‌లు దగదర్తి మండలం ఉలవపాళ్ళ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వీరివురు మృతి చెందిన విషయం తెలిసిందే. పాముల మస్తాన్ కుటుంబానికి వైఎస్ఆర్ బీమా కింద అంత్యక్రియల కోసం బుధవారం వైసిపి నేత గందూరు శ్రీనివాసులు పది వేల రూపాయల ఆర్థియ సహాయాన్ని మృతుడి భార్య పాముల పోలమ్మకు అందజేశారు. త్వరలో మిగిలిన ఆర్థిక సహాయం బీమా కింద అందజేయడం జరుగుతుందని తెలిపారు.సచివాలయ కార్యదర్శి రావి చైతన్య, సచివాలయ సంక్షేమ కార్యదర్శి కావ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌సి కాలనీలలోని తుఫాన్ బాధితులను ఆదుకోండి



**పొదలకూరు డిసెంబర్ 13 ప్రభాతవార్త** మిచాంగ్ తుఫాన్ మండలంలోని లోతట్టు ప్రాంత వాసులను తీవ్రమైన ఇబ్బందులకు గురి చేసిందని మండలంలోని పలు ఎస్‌సి కాలనీలలో నష్టపోయిన తుఫాన్ బాధితులను వెంటనే ఆదుకోవాలని టిడిపి మండలాధ్యక్షులు తలచిరు మస్తాన్‌బాబు,పట్టణ అధ్యక్షులు బొద్దులూరు మల్లికార్జుననాయుడు ,రైతు సంఘం నాయకులు కోదూరు పెంచలబాస్కర్‌రెడ్డి ,అక్కిం సుధాకర్‌రెడ్డి కోరారు. ఈమేరకు పొదలకూరు తహసిల్దారును కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రతి గ్రామంలోని ఎస్‌సి,ఎస్‌టి కాలనీలోని ప్రజలు తుఫాన్ కారణంగా ఇండ్లలోకి నీళ్ళు చేరాయని సక్రమంగా కరెంటు అందలేదని ఇప్పటికి పనులు లేక అష్టకష్టాలు పడుతున్నారని ప్రభుత్వం వీరిపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి 25 కేజిల బియ్యం,నిత్యావసర సరుకులు, 2500 రూ ప్రత్యేక ఆర్థిక సహాయం ఒక్కొక్క కుటుంబానికి అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో టిడిపినాయకులు బక్కయ్యనాయుడు, పల్లారపు కృష్ణాయాదవ్, వెంకటరమణయ్య,తల్లిక ప్రసాద్,నారయ్య నాయుడు,బ్రహ్మయ్య,మోహన్‌రావు,పెంచలయ్య,తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధిత మహిళకు పసుపులేటి చేయూత



**కావలి, డిసెంబరు 13 ప్రభాతవార్త** కావలి పట్టణం 18వ వార్డులో నివసిస్తున్న దుద్దు వరలక్ష్మి పూరిల్లు అగ్నికి ఆహుతి కావడంతో పసుపులేటి సుధాకర్ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు బుధవారం ఆ ఇంటిని పరిశీలించారు. బాధిత మహిళను పరామర్శించి పసుపులేటి సుధాకర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి సుధాకర్ సహకారంతో నిత్యావసర సరుకులు, నగదు అందజేశారు. తమ ట్రస్ట్ తరపున పసుపులేటి సుధాకర్ అండగా వుంటారని బాధిత మహిళ దుద్దు వరలక్ష్మికి తెలిపారు. ఈ సందర్భంగా పసుపులేటి సుధాకర్‌కు, పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, టీం పసుపులేటి సభ్యులు పాల్గొన్నారు.

## రెండవరోజు కొనసాగిన అంగన్‌వాడీల ధర్నా



కోవూరు, డిసెంబరు 13ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలను పరిష్కారం చేయకుండా కాలయాపన చేయడంతో తాము చేస్తున్న నిరసన దీక్షలు పరిష్కారం అయ్యే వరకు కొనసాగుతాయని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రెహనాబేగం తెలిపారు. కోవూరులోని ప్రాజెక్టు కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన ధర్నా కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే తెలంగాణ ప్రభుత్వం కన్నా వెయ్యి కరూపాయలు అదనంగా పెంచుతామని పాదయాత్ర సమయంలో జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు పూర్తయినా అంగన్‌వాడీలకు ఒక్క రూపాయి కూడా పెంచలేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యువిటీ అమలు చేయాలని, పదవీ విరమణ చేసిన ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త, ఆయాకు 5 లక్షలు ఇవ్వాలని తాము డిమాండ్‌లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా నేటికీ దానిని అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. ప్రభుత్వం తమ డిమాండ్లు పరిష్కరించే వరకు ఈ ధర్నాలు కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నేతలు విజయమ్మ, భవాని, తదితరులు ఉన్నారు.

## జవహర్ భారతిలో ముగిసిన అంతర్ కళాశాలల క్రీడలు



**కావలి రూరల్, డిసెంబరు 13 ప్రభాతవార్త** కావలి జవహర్ భారతి కళాశాలలో రెండు రోజుల పాటు జరిగిన విక్రమ సింహపురి యూనివర్శిటీ అంతర్ కళాశాలల క్రీడా పోటీలు బుధవారంతో ముగిశాయి. ఈ పోటీలలో వ్యక్తిగత ఛాంపియన్ షిప్(మెన్)ను కావలి జవహర్ భారతి డిగ్రీ కళాశాల విద్యార్థి మహేష్ కైవసం చేసుకున్నాడు. వ్యక్తిగత ఛాంపియన్‌గా (ఉమెన్) నెల్లూరు డికెడబ్ల్యు కళాశాలకు చెందిన విద్యార్థి సుప్రియ నిలిచింది. ఓవరాల్ ఇనిస్టూషనల్ ఛాంపియన్ షిప్ (మెన్) కావలి జవహర్ భారతి, ఓవరాల్ ఇనిస్టూషనల్ (ఉమెన్) నెల్లూరు డికెడబ్ల్యు కళాశాల నిలిచింది. టెన్నిస్ సింగిల్స్ విన్నర్స్‌గా నెల్లూరు విఎస్‌యు పిజి సెంటర్, రన్నర్స్‌గా కావలి జవహర్ కళాశాల నిలిచింది. టెన్నీస్ డబుల్స్ విన్నర్స్‌గా కావలి జవహర్ భారతి కళాశాల, రన్నర్స్‌గా నెల్లూరు విఎస్‌యు పిజి సెంటర్ నిలిచింది.ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విక్రమ సింహపురి యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రారెడ్డి విచ్చేసి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జవహర్ భారతి కళాశాల క్రీడలకు మొదటి నుండి మంచి ప్రోత్సాహాన్ని ఇస్తుందన్నారు. ఇక్కడ మౌళిక సదుపాయాలు, అధునాతన సదుపాయాలు వుండడం క్రీడాకారులకు మంచి అవకాశమని తెలిపారు. దీనికి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడా పోటీల ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఆర్.మాల్యాద్రి, జవహర్ భారతి డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి.ప్రసాదరెడ్డి, యూనివర్శిటీ పరిధిలోని ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ప్రధాని నరేంద్ర మోడీ కృషి



**కావలి రూరల్, డిసెంబరు 13 ప్రభాతవార్త** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అంత్యోదయమే లక్ష్యంగా అట్టడుగు వర్గాల వారి అభ్యున్నతికి గ్రామాలలో అనేక రకాలైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి రాష్ట్ర సంయుక్త కోశాధికారి కందుకూరి వెంకట సత్యనారాయణ తెలిపారు. కావలి రూరల్ మండలం కొత్తపల్లి గ్రామంలో బుధవారం ఎంపిడివో ఎ.వి.కృష్ణమోహన్ అధ్యక్షతన వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కందుకూరి సత్యనారాయణ మాట్లాడారు. ప్రస్తుతం వ్యవసాయంలో అనేక రకాలైన నూతన పద్ధతులు వచ్చి వున్నాయని సంబంధిత అధికారులు ఆ పద్ధతులను మీకు తెలియజేశారన్నారు.వాటిని ఉపయోగించుకుని వ్యవసాయంలో నూతన వరవడి అవలంభించి మంచి ఉత్పత్తి, లాభసాటి వ్యవసాయం చేసుకోవాలని కోరారు. గ్రామాలలోని ప్రజలు అనేక రకాలైన పథకాలను ఉపయోగించుకుని లబ్ధిపొందాలని కోరారు. గ్రామ వికాశమే దేశ వికాసమని కావున ప్రజలు సంక్షేమ పథకాలు ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి అసెంబ్లీ కన్వీనర్ సి.వి.సి.సత్యం, అధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## జగనన్ననే గెలిపించండి ....మేకపాటి రాజగోపాల్‌రెడ్డి



**వరికుంటపాడు,డిసెంబర్ 13,ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రి గా జగనన్న నే గెలిపించుకోవాలనీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.బుధవారం తిమ్మారెడ్డిపల్లి సచివాలయ పరిధిలోని టి.కొండారెడ్డిపల్లి గ్రామంలో సొసైటి డెరెక్టర్ జక్కం శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యామ్రాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమములో మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ముఖ్యఅధిధిగా పాల్గొని స్దానిక సెంటర్ వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం జగనన్న ప్రభుత్వం లో అభివృద్ధి పధంలో ముందుకు దూసుకుపోతుందనీ,సంక్షేమ పథకాలతో ప్రజలను ఆర్థికంగా నిలబెడుతున్నారన్నారు.రానున్న 2024 ఎన్నికల్లో ప్రజలు జగనన్న ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలనీ సూచించారు.అనంతరం ఎస్సీ కాలనీలో గడపగడప తిరిగి సమస్యలను అడిగితెలుసుకున్నారు.అనంతరం అసైన్‌మెంట్ భూములను జగనన్న సెటిల్‌మెంట్ గా మార్చి ఇచ్చిన ధృవీకరణ ప్రతాలను పంపీణీ చేశారు.ఈ కార్యక్రమములో మాజీ ఎఎంసి చైర్మన్ షేక్ అలీ అహ్మద్,మండలపార్టీ కన్వీనర్ మండలపు తిరుపతినాయుడు,సొసైటి అధ్యక్షుడు గుంటుపల్లి రామాంజనేయులు,మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ జిలానీ భాష,జిల్లా ఈసి మెంబర్ మాగంటి శ్రీనివాసులు,స్దానిక నేతలు యర్రగూటి మాలకొండారెడ్డి,దాసరి యర్రా ఓబయ్య,బాదం నారాయ ణరెడ్డి, ఎల్ఐసి నారాయణ,మహిళ నేతలు కొండమ్మ,సరోజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మేకపాటి రాజగోపాల్‌రెడ్డి రాక

**వరికుంటపాడు,డిసెంబర్ 13,ప్రభాతవార్త :** మండలంలోని వేంపాడు సచివాలయం పరిధిలో గురువారం జరగనున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యాక్రమముకు ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పాల్గొంటారనీ మండల పార్టీ కన్వీనర్ మందలపు తిరుపతి నాయుడు, ఎంపీపీ గవదకట్ల వెంకటలక్ష్మమ్మ తెలిపారు.ఈ కార్యాక్రమము సాయంత్రం మూడు గంటలకు ప్రారంభం అవుతుం దనీ కావున మండలంలోని పార్టీ నేతలు,ప్రజా ప్రతినిధులు,సచివాలయాల కన్వీనర్లు,గృహ సారధులు,కార్యకర్తలు, అన్ని శాఖల అధికారులు హాజరై కార్యాక్రమాన్ని విజయవంతం చేయాలనీ కోరారు.



## యాచకులకు దుప్పట్లు పంపిణీ చేసిన సనాతన ఫౌండేషన్

కావలి రూరల్, డిసెంబరు 13 ప్రభాతవార్త సనాతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో జగ్గయ్యపేటకు చెందిన డాక్టర్ అరుణ, యుఎస్‌లో వుంటున్న భవినేని అరుణల తండ్రి స్వర్గీయ మల్లికార్జునరావు పేరు మీద బుధవారం కావలి,పరిసర ప్రాంతాల్లోని యాచకులకు, నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సనాతన ఫౌండేషన్ అధ్యక్షులు బొద్దుకూరి నారాయణరావు మాట్లాడుతూ శీతాకాలం అయినందున మంచు నుంచి రక్షణ కొరకు యాచకులకు దుప్పట్ల పంపిణీకి సహకరించిన డాక్టర్ అరుణ, భవినేని అరుణలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సనాతన ఫౌండేషన్ కావలి డివిజన్ అధ్యక్షులు చిలకపాటి శీనుయాదవ్,సభ్యులు పాల్గొన్నారు.

## వైకాపాలో చేరిన కొమ్మి సోదరులు



**చేజర్ల,డిసెంబర్13,ప్రభాతవార్త :** ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు కొమ్మి లక్ష్మయ్యనాయుడు సోదరులు ముగ్గురు వైసిపిలోకి బుధవారం ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సమక్షంలో చేరారు. ఈసందర్భంగా మండలంలోని కొమ్మి సోదరులైన సిద్దులనాయుడు, రమేష్‌నాయుడు, ప్రసాద్ నాయుడు వారి అనుచరులతో స్వగ్రామమైన పుల్లనీళ్లపల్లిలో విక్రమ్‌రెడ్డి సమక్షంలో వైసిపిలోకి చేరారు. దీంతో నియోజకవర్గంలోని చేజర్ల మండలం వైసిపి పార్టీ బలపడిందని తెలిపారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విఎస్‌యు వ్యాయామ అధ్యాపకుల సంఘం ఎంపిక


**కావలెను**

నెల్లూరు నందు గల మా కంపెని NGN Health Care India Pvt.Ltd లో పని చేయుటకు ఆసక్తి గల Medical Representatives కావలెను.వింజమూరు పరిసర ప్రాంతాలు మరియు తిరుపతి చిత్తూరు పరిసర ప్రాంతాలలో వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
విద్యార్హత : ఇంటర్, ఏదైన డిగ్రీ
జీతం 14,000/- నుండి 20,000/- ఇవ్వబడును.
వివరాలకు సంప్రదించండి...
సెల్ : 9010345117, 9010345118


**కావలి రూరల్, డిసెంబరు 13 ప్రభాతవార్త** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలల పరిధిలోని వ్యాయాయ అధ్యాపకులు కావలి జవహర్ భారతి కళాశాలలో జరిగిన అంతర్ కళాశాలల అథ్లెటిక్ పోటీలు సందర్భంగా సమావేశమై విఎస్‌యు వ్యాయామ అధ్యాపకుల సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వ్యాయామ అధ్యాపకుల సంఘం అధ్యక్షులుగా ఆత్మకూరు డాక్టర్ ఎస్ఆర్‌జె డిగ్రీ కళాశాల వ్యాయామ అధ్యాపకులు సిరిమామిళ్ళ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా గూడూరు డికెడబ్ల్యు కళాశాల వ్యాయామ అధ్యాపకులు పిడికెఆర్ రవికుమార్, జాయింట్ సెక్రటరీగా శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల వ్యాయామ అధ్యాపకులు కె.తిరిపాలు, కోశాధికారిగా వెంకటా చలం అలెక్సా కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ రామిశెట్టి కృష్ణకుమారిలను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వ్యాయామ అధ్యాపకులు డాక్టర్ ఆర్.మాల్యాద్రి, డాక్టర్ పి.నారా యణరాజు, డాక్టర్ పి.ప్రసాద్‌రెడ్డి, డాక్టర్ ప్రవీణ్‌కుమార్, సి.హెచ్.మణికంఠ, వి.శ్రీనివాసులు, కె.బాబు, శివరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గండిపాలెం గ్రామంలో గ్రామసభ నిర్వహించిన రెవెన్యూ అధికారులు



**ఉదయగిరి,డిసెంబర్13,ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని గండిపాలెం గ్రామంలో గ్రామసభను ఉదయగిరి రెవెన్యూ అధికారులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉదయగిరి తహశీల్దార్ సానా శ్రీనివా సులురెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని భూ రీసర్వేకు సంబంధించి సమస్యలు ఉంటే లబ్ధిదారులు,రైతులు వారి వద్ద ఉన్న ఒరిజినల్ దస్తావేదులను తీసుకుని గ్రామ రెవెన్యూ అధికారులను సంప్రదించాలని తెలి పారు. గ్రామంలో భూ రీసర్వే జరిగేటప్పుడు పొలాల వద్దకు వచ్చి ఖచ్చితమైన హద్దులను నిర్ధారించుకోవాలని వారికి సూచించారు.గ్రామసభలో కొంతమంది రైతులు లేవనెత్తిన అసైన్‌మెంట్ భూములకు సంబంధించిన సమస్యల గురించి తహశీల్దార్ తగిన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో గండిపాలెం సర్పంచ్ గొల్లపల్లి కల్పన,విఆర్వో వి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## 2వ రోజుకు చేరిన అంగన్వాడీ కార్యకర్తలు నిర్వహించిన ధర్నా




**ఉదయగిరి,డిసెంబర్13,ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని ఎంపిడివో కార్యాలయ ఆవరణంలో గల ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట నాలుగు మండలాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు రెండవ రోజు ధర్నాకు దిగారు.నాలుగు మండలాల నుండి భారీగా అంగన్‌వాడీలు తరలి వచ్చిన న్యాయబద్ధమైన తమ కోరికలను తీర్చాలని తెలిపారు.ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా కార్యదర్శిరెహానా బేగం ముఖ్య అతిధిగా పాల్గొని ప్రభాతవార్తతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనాలు 26వేలు చెల్లించాలని సుప్రిం కోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటిని అమలు చేయాలని,మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చి మినీ వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలిని తెలిపారు.రిటైడ్‌మెంట్ బెనిఫిట్‌ను 5లక్షలకు పెంచాలని,హెల్పర్ల ప్రమోషన్లో నిబంధనలు రూపొందించాలన్నారు.ప్రమోషన్ వయస్సు 50సంవత్సరాలకు పెంచి సర్వీలో ఉంటూ చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం,భీమా ఇవ్వాలని తెలిపారు. వైయస్సార్ సంపూర్ణ పోషణ మెనూచార్జీలు పెంచాలని,గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలని తెలిపారు. 2017 నుండి రావాల్సిన టిఎ బకాయిలు చెల్లించాలని,సమావేశాలకు వెళ్తున్నప్పుడు ప్రయాణం ఖర్చులు ప్రభుత్వం ఇవ్వాలని తెలిపారు.లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు ఇవ్వాలని,ఎఫ్ఆర్ఎస్‌ను రద్దు చేయాలని కోరారు.ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచి ప్రీ స్కూల్‌ను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలని,ఆగిపోయిన సూపర్వైజర్ పోస్టులను వెంటనే బర్తీ చేయాలని కోరారు.ప్రభుత్వం దిగివచ్చి ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకు తమ సమ్మెను నిరవధికంగా కొనసాగిస్తామని ప్రభుత్వం అనాలోచితంగా ఎలాంటి పనులకు పూనుకున్నా అందుకు పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతునాయకులు కాకు వెంకటయ్య.ఐసిడిఎస్ జిల్లా ఉపాధ్యాక్షురాలు రజియాబేగం,అంగన్వాడీ కార్యకర్తలు,ఆయాలు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ఖచ్చితంగా ఆదుకుంటాం

**ఉదయగిరి,డిసెంబర్13,ప్రభాతవార్త** ఉదయగిరి మండల కేంద్రంలో ఉద యగిరి నియోజకవర్గ సమన్వయర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ప్రభాతవార్తతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిచాంగ్ తుఫాన్ ప్రభా వంతో నష్టపోయిన మెట్ట రైతులను ఆదుకోవాలని వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని కోరినట్లు ఆయన తెలిపారు.అందుకు సానుకూలంగా స్పందించిన ఆయన నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని హామీఇచ్చారని తెలిపారు.నియోజకవర్గంలో వరి,తమలపాకు,అరటి,వేరుశనగ లాంటిపంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని రైతులు తీవ్ర నష్టాలకు గురైయ్యారని వారికి వీలైనంత త్వరగా నష్టపరిహారం అందేలా చూస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు,అభిమానులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చి ఎంపిడిఒగా నరసింహారావు



**బుచ్చి డిసెంబర్ 13 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం ఎంపిడిఒగా నరసింహారావు బాధ్యతలు స్వీకరించారు. బదలీపై చిత్తూరు జిల్లా బుచ్చి నాయుడు కండ్రికకు బదలీ అయిన ఆయన మరలా బదలీపై బుచ్చిరెడ్డి పాళెంకి బదలీ అయ్యారు.ఈ సందర్భంగా ఆయనను సిబ్బంది స్వాగతించారు.

## ఎనర్జీ అసిస్టెంట్లను సచివాలయ ఉద్యోగులుగా గుర్తించాలి



**కావలి, డిసెంబరు 13 ప్రభాతవార్త** ఎనర్జీ అసిస్టెంట్లను సచివాలయ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కావలి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిడివో ఎ.వి.మోహన్‌రావును బుధవారం కలిసి ఎనర్జీ అసిస్టెంట్లు వినతి పత్రం అందజేశారు. సచివాలయంలోని గ్రామ, వార్డు ఎనర్జీ అసిస్టెంట్ కార్యదర్శుల్ని గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులుగా పరిగణించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చిందన్నారు. 19 శాఖల ఉద్యోగులను నియమించి సేవలందిస్తుందన్నారు. అయితే ఎనర్జీ అసిస్టెంట్లు సచివాలయమా లేదా ఎపిఎస్‌పిడిసిఎల్ అని తెలియక ఆందోళనలో వున్నారన్నారు. ఎనర్జీ అసిస్టెంట్ల బ్రతుకుల్ని గాలిలో దీపాలుగా మార్చేశారన్నారు. ఇప్పటికే స్తంభాలపై నుంచి 130 మంది కరెంట్ షాక్‌కు గురై కిందపడి మరణించారన్నారు. వంద మందికి పైగా కాళ్ళు, చేతులు విరిగి మంచానికి పరిమితమయ్యారన్నారు. మరణించిన వారి కుటుంబాలకు సంబంధించి ఉద్యోగ కల్పన చేయలేదన్నారు. ఆ కుటుంబాలను ఆదుకోవాలన్నారు. వెంటనే ఎనర్జీ అసిస్టెంట్లను సచివాలయ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి 9 కోట్ల రూపాయల దోపిడీని ఆధారాలతో బయటపెడతా !



**కావలి, డిసెంబరు 13 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఇరిగేషన్‌లో దాదాపు 9 కోట్ల రూపాయలు దోపిడీ చేశారని ఆధారాలతో సహా బయటపెడతానని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా మాజీ అధ్యక్షులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్ హెచ్చరికలు చేశారు. ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి అవినీతికి అంతులేదని ఆయన దుయ్యబట్టారు. కావలి పట్టణ వైట్ హౌస్ కన్వెషన్ హాలులో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఎమ్మెల్యే ఇంటి ముందు ఆక్రమించిన స్థలం, పక్కనే ఇరిగేషన్ కాలువ ఆక్రమణలపై అధికారులు మౌనం పాటించడం పట్ల వారికే ఇబ్బందివస్తుందని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేసిందేమి లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులకు వైసిపి ఫోటో తగిలించుకుని ప్రజల్ని మోసం చేస్తున్నారన్నారు. కావలి నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి కూడా అభివృద్ధి చేసిందేమి లేదాన్నారు. ఆయన రానున్న ఎన్నికలలో టికెట్ కూడా రాదన్నారు. అయితే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ ఎమ్మెల్యేకు టికెట్ ఇస్తే ఎంతో సంతోషిస్తామన్నారు. వైసిపి అధిష్టానం ఒకవేళ ఆయనకు టికెట్ ఇచ్చినా ఓడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి చేసిన దోపిడీ, దుర్మార్గాలు ప్రజలకు తెలుసునన్నారు. గ్రావెల్ మాఫియా, భూ మాఫియా, ఇసుక మాఫియాలతో కోట్ల రూపాయలు దోచుకున్నారన్నారు. ఆయన అవినీతి కావలి నియోజకవర్గ ప్రజలందరికి తెలుసునన్నారు. ఇటీవల కాలంలో ఇరిగేషన్ శాఖకు సంబంధించి 9 కోట్ల రూపాయల నిధులను దోచుకున్నారన్నారు. వాటికి సంబంధించిన ఆధారాలతో బయటపె డతానన్నారు. అలాగే కావలి మున్సిపల్ నిధుల్ని స్వాహా చేసిన వివరాలను కూడా ప్రజల ముందు వుంచుతామన్నారు. కాంట్రాక్టర్ల దగ్గర కమీషన్లకు కక్కుర్తి పడటంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు మూలనపడ్డాయన్నారు. తుమ్మలపెంట రోడ్డు, ముసునూరు రోడ్డు, ఆయన ఇంటి ముందు రోడ్డు అభివృద్ధి చేయకపోవడం వెనుక కమీషన్ల బాగోతమే అందుకు నిదర్శనమన్నారు. అలాగే కావలి పెద్దపవని రైల్వే బ్రిడ్జి కూడా పూర్తి చేయలేని దుస్థితిలో ఎమ్మెల్యే వున్నారన్నారు. రానున్న ఎన్నికలలో పొరపాటున ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డికి ఓటు వేసి గెలిపిస్తే మన ఇళ్లను కూడా దౌర్జన్యంగా ఆక్రమిస్తాడన్నారు. ఇప్పటికే ఎవరైనా ప్రశ్నిస్తే దాడులు, తప్పుడు కేసులు పెట్టించిన విషయం ప్రజలందరికి తెలిసిందేనన్నారు. ఈ ఎమ్మెల్యేను ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా వున్నారన్నారు. ఈ కార్యక్రమానికి తొలుత బిజెపి నాయకులతో రానున్న ఎన్నికలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, బిజెపి బోగోలు, అల్లూరు, కావలి మండలాల అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు, కన్యకూరు శ్రీనివాసులు, మామిడాల వెంకటేశ్వర్లు, ప్రసాద్, బిజెపి నాయకులు మంద కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిబాధితురాలు వరలక్ష్మికి 50 వేలు ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే



**కావలి, డిసెంబరు 13 ప్రభాతవార్త** కావలి పట్టణం 18వ వార్డులో నివసిస్తున్న దుద్దు వరలక్ష్మికి చెందిన అగ్నికి ఆహుతైన ఇంటిని బుధవారం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సందర్శించారు. బాధితులను ఓదార్చారు. 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. వైసిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి 5 వేల రూపాయలు, 25వ వార్డు వైసిపి ఇన్‌చార్జ్ నెల్లూరు వెంకటేశ్వరరెడ్డి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. వరలక్ష్మి గృహం అగ్ని ప్రమాదంలో పూర్తిగా కాలిపోవడం దురదృష్టకరమన్నారు. ఈ అగ్ని బాధితురాలి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామన్నారు. ప్రభుత్వ పరంగా నూతన గృహాన్ని నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు. అక్కడికక్కడే ఆర్డీవో శీనానాయక్‌తో మాట్లాడి ఈ బాధితురాలికి ప్రభుత్వ పరంగా అందాల్సిన సహాయాన్ని అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, నెల్లూరు వెంకటేశ్వ రరెడ్డి, చెన్ను ప్రసాద్‌రెడ్డి, కనపర్తి రాజశేఖర్, అబ్దుల్లా, వైసిపి నేతలు పాల్గొన్నారు.

## ఏ ముఖ్యమంత్రి చేయలేని అభివృద్ది సియం జగన్మోహన్‌రెడ్డి చేశారు



**కావలి, డిసెంబరు 13 ప్రభాతవార్త** గతంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి అర్హులందరిని ఆదుకున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని 19వ వార్డులో వైసిపి వార్డు అధ్యక్షులు, వైసిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు పందిటి కామరాజు ఆధ్వర్యంలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి జగనన్న సంక్షేమ పథకాల కరపత్రాల్ని పంపిణీ చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రానున్న ఎన్నికలలో జగనన్నను ముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రజలు సిద్ధంగా వున్నారన్నారు. కొంతమంది పనిగట్టుకొని ప్రజల్ని, రైతుల్ని తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. నాన్ డెల్టా ప్రాంతంలో కమర్షియల్ క్రాప్ వేసుకోవాలని చెప్పడం జరిగిందన్నారు. దీనివల్ల రైతులు నష్టపోరన్నారు. అయితే దీనిని కూడా రాజకీయం చేస్తున్నారన్నారు. నీళ్ల లేనందువల్ల రైతులు పెట్టుబడులు పెట్టి నష్టపోతారని చెప్పడం జరిగిందన్నారు. అందుచేత వాణిజ్య పంటలు వేసుకుంటే రైతులకు ఆదాయం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, గంధం ప్రసన్నాంజనేయులు, కనపర్తి రాజశేఖర్, కనమర్లపూడి వెంకట నారాయణ, మండలి కృష్ణారావు, చేవూరి కిరణ్‌కుమార్, వైసిపి నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హసనాపురంలో నూతన ఐటిఐ కళాశాల ప్రారంభం

**అనుమసముద్రంపేట ,డిసెంబర్13,ప్రభాతవార్త :** మండలంలోని హసనాపురంలో 6.78కోట్ల రూపాయలతో నిర్మించిన నూతన ఐటిఐ కళాశాల భవనాన్ని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులతో కలిసి బుధవారం ప్రారం భించారు. కళాశాల ప్రారంభానికి వచ్చిన ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డికి స్థానిక ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా కళాశాలలు మూడు న్నాయని



ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఐటిఐ కళాశాలకు శాశ్వత భవనాలున్నాయని ప్రస్తుతం ఏఎస్‌పేట మండలం హసనాపురంలో శాశ్వత భవనంలో కళాశాలను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. మండల కేంద్రమైన సంగంలో ఎడిఎఫ్ సౌజన్యంతో ప్రవేటు భాగస్వామ్యంతో ఐటిఐ కళాశాల నిర్మాణం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో ఐటిఐ చదివేవారు చాలా అవసరం అవుతారని ఇప్పటి నుంచే విద్యార్థులు ఐటిఐ లాంటికోర్సుల్లో చదివే విధంగా ప్రోత్సహించేలా ఆత్మకూరు నియోజకవర్గంలో మూడు ఐటిఐ కళాశాలలను ఏర్పాటు చేసి అన్ని వసతులను ఏర్పాటు చేశామన్నారు. ఇక్కడి విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధికోసం ఐటి వారిని భాగస్వాములను చేసి కళాశాలలో నూతన పరికరాలతో వర్క్‌షాప్‌ను ఏర్పాటు చేయనున్నామన్నారు. రాబోయే రోజుల్లో పారిశ్రామిక అభివృద్ధి, నైపుణ్యం కలిగిన విద్యార్థులు అవసరమనే విషయం గుర్తించి ముఖ్యమంత్రి విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలోజడ్పీటిసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ, ఎంపిపి పద్మజారెడ్డి, రాజవోలు సొసైటీ మాజీ ఛైర్మెన్ కాటంరెడ్డి నర్సింహారెడ్డి, సొసైటీ ఛైర్మెన్ కల్లూరు ప్రభాకర్‌రెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ పులిమి వెంకట రమేష్‌రెడ్డి, మండల మైనార్టీ నాయకులు షేక్ జిలానీబాషా, మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సందానిబాషా, నాయకులు అంబవరపు కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయం



**వరికుంటపాడు, డిసెంబర్ 13,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారనీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని తిమ్మారెడ్డిపల్లి సచివాలయం పరిధిలో మాజీ ఎఎంసి ఛైర్మన్ షేక్ అలీ అహ్మద్, సర్పంచ్ మేడిద నారాయణమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యాక్రమానికి ముఖ్య అధిధిగా పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి, యువనేత మేకపాటి అభినవ్ రెడ్డి లు పాల్గొన్నారు. ముందుగా జాతీయ రహదారి నుండి జనసందోహం తమ అభిమానాన్ని చాటుకుంటూ పెద్ద ఎత్తున పూల వర్షం కురిపిస్తు, బాణా సంచా మోతల మధ్య, తప్పెట్ల, డిజె సందడితో మేకపాటికి ఘన స్వాగతం పలికారు. మహిళలు సైతం ప్రత్యేకంగా మంగళ హారతులతో ఆహ్వానం పలికారు. అనంతరం తిమ్మారెడ్డిపల్లిలో ప్రతి ఒక్కరితో మమేకమై సాగిన గడపగడపకు కార్యక్రమ ములో ప్రజలు మేకపాటి రాజగోపాల్‌రెడ్డి కి నీరాజనం పలకడం అధికార వైకాపా లో నూతన ఉత్తేజాన్ని నింపింది. ఈ సందర్భంగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్న అందించిన అనేక సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందాయి అనేందుకు ఈ రోజు ప్రజలు చూపుతున్న ఆధారాభిమానాలే నిదర్శనం అని కొనియాడారు. విద్య, వైద్యం ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ నాడు-నేడు, అమ్మవడి, జగనన్న ఆరోగ్య సురక్ష ,కోట్ల రూపాయలతో వైద్య కళాశాలను నిర్మించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. అనంతరం సంక్షేమ పథకాల కరదీపికలను ప్రజలకు అందించి, అందులో ఉన్న ప్రతి పథకం అందిందా లేదా అంటూ అడిగితెలుసుకుంటూనే, ప్రజా సమస్యలను తెలుసుకొని, పరిష్కరిస్తామనీ హామి ఇచ్చారు. ఈ కార్యక్రమములో ఎంపీపీ గవదకట్ల వెంకటలక్ష్మమ్మ, మండల పార్టీ కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు, సొసైటి అధ్యక్షుడు గుంటుపల్లి రామాంజనేయులు, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ జిలానీ భాష, తహశీల్దార్ నేలపాటి మల్లికార్జున, ఎంపిడిఓ చేవూరి. శ్రీదేవి, దుత్తలూరు మండల పార్టీ కన్వీనర్ దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, పార్టీ జిల్లా ఈసీ మెంబర్లు మాగంటి శ్రీనివాసులు, దొంతిరెడ్డి జయసింహారెడ్డి , ఉపసర్పంచ్ రసూల్, నాయకులు జక్కం శ్రీనివాసులురెడ్డి, గవదకట్ల మల్లికార్జున, బొడ్డు వెంకటేశ్వర్లు రెడ్డి, దాసరి యర్రాఓబయ్య, మాలకొండ రావు, హైమారావు, మల్లికార్జున చెన్నకేశవులు, మధుసూధన్‌రావు, మేడిద వెంకటశ్వర్లు, అంబటి రాజేష్, నరేష్, యలమంద, మార్కండేయులు, ముస్తఫా, సుందరరామిరెడ్డి, నిఫాద్, ఎపియం వైనారూత్, ఎఈ హౌసింగ్ ఎఫ్రాయిమ్, పిఆర్ ఎఈ నందకిషోర్, ఆర్ఐ సాయి కిరణ్, ఎపిఓ హజరత్‌నాయక్ మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరి సామాజిక ఆరోగ్య కేంద్రంలో మొట్టమొదటి కాన్పు ఆపరేషన్ సక్సెస్

**ఉదయగిరి, డిసెంబర్13, ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో మొదటిసారిగి గర్భిణికి శస్త చికిత్స అందించి కవలపిల్లలకు ప్రాణం పోశారు. దుత్తలూరు మండలానికి చెందిన వై.ంజిత పురిటినొప్పులతో బాధపడుతుండగా వారి కుటుంబసభ్యులు 108వాహనంలో ఉదయగిరి ప్రభుత్వ



ఆసుపత్రికి తరలించారు. గైనకాలజిస్టు డాక్టర్ అనుషిక్తా, మరోడాక్టర్ అనీషా వెంటనే పేషంట్‌కు వైద్యం అందించి ఎమర్జెన్సీ అవ్వడం వలన ఆపరేషన్ చేసి కవల మగపిల్లలను పురుడు పోశామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ అనుషిక్తా మాట్లాడుతూ ఉదయగిరి సామాజిక ఆరోగ్య కేంద్రంలో అన్ని సదుపాయాలు అందు బాటులో ఉండి పేదలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు సిద్ధంగాఉన్నామని, అన్ని డిపార్ట్మెంట్‌ల సహకా రంతో ఈ ఆపరేషన్ నిర్వహించగలిగామన్నారు. ఉదయగిరి ప్రాంతానికి చెందిన ప్రజలు ఎలాంటి వైద్యా నికైనా దూరప్రాంతానికి వెళ్లాల్సిన అవసరం లేదని, మెరుగైన వైద్యం అందించడానికి డాక్టర్లు సిద్ధంగా ఉన్నా రని తెలిపారు. ఆపరేషన్ అయిన తర్వాత తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సులు మాధవి, నీలిమా తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

## డిమాండ్‌లు నెరవేర్చకపోతే ధర్నాకు దిగుతాం

**ఉదయగిరి, డిసెంబర్13, ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు డిసెంబర్ 18వ తేదీ నుండి ధర్నాకు వెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రాష్ట్ర సిఐటియు యూనియన్ పిలుపుమేరకు జిల్లా యూనియన్ ఆర్గనైజర్ ఉన్ని మొదల గురవయ్య మాట్లా డుతూ ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతం 26వేల



రూపాయలు ఇవ్వాలని, పనిదినాల టార్గెట్ రద్దుచేసి ఫీల్డ్ అసిస్టెంట్లు అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో విలీనమైన గ్రామపం చాయతీలలో యదావిధిగా ఉపాధిహామీ పథకం అమలు చేయాలని, అక్కడ ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. 3సంవత్సరాలు పూర్తయిన ఫీల్డ్ అసస్టెంట్లు అందరికీ ఎఫ్‌టిఈ అమలు చేయాలని తెలిపారు. అర్హత అనుభవం కల్గిన ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రమోషన్ కల్పించాలని కోరారు. తారతమ్యాలు లేకుండా అందరినీ ఫీల్డ్ అసిస్టెంట్లుగా కొనసాగించాలని కోరారు. ఫీల్డ్ అసిస్టెంట్లు అందరికీ హెల్త్ కార్డులు మంజూరు చేసి ప్రమదావశాత్తు మరణించినట్లు అయితే 10లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ ఇత్తడి ప్రతాప్, కార్యదర్శి ఎస్‌కె. ముత్యా, ప్రధాన కార్యదర్శి బుడంగుంట్ల సిద్ధయ్య, ప్రవీణ్ పలువురు పాల్గొని ఏపివో శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు.

## కామాక్షితాయికి ముక్కుపుడక బహుకరణ



**బుచ్చి డిసెంబర్ 13 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి, కామాక్షితాయి అమ్మవారికి కిమ్స్ హాస్పటల్ (నెల్లూరు)కి చెందిన తాళ్లూరు గిరినాయుడు అమ్మవారికి ముక్కుపుడను కానుకగా అందజేశారు. ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు దంపతులు, ఆలయ ఇఒ గిరికృష్ణా అతిధులను ఆలయ మర్యాదలతో స్వాగతించి వారి గోత్రనామాలతో పూజలు చేయించి వారిని శేషవస్త్ర ములతో సత్కరించారు. తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

## దక్షిణకాలువ ద్వారా రైతులకు సాగునీరందించాలి



**చేజర్ల, డిసెంబర్13, ప్రభాతవార్త :** మండలంలోని నాగులవెల్లటూరు గ్రామానికి సోమశిల జలాశయం నుండి దక్షిణ కాలువద్వారా రైతులకు వెంటనే సాగునీరు విడుదల చేయకుంటే రాస్తారోకో చేస్తామంటూ రైతులు బుధవారం నిరసన తెలిపారు. ఈసందర్భంగా సోమశిల జలాశయం నుండి దక్షిణ కాలువనుండి 5ఎల్ వరకు అధికారికంగా నీరు విడుదల చేస్తామని అధికారులు ప్రకటించారు. కానీ విడుదల చేయలేదన్నారు. ప్రస్థుతం6ఎల్ కాలువక్రింద సుమారు 2వేల ఎకరాలు వరిపంట పండుతుందన్నారు. సంబంధిత అధికారులు గ్రామంలోని దక్షిణ కాలువ 6ఎల్‌కు వెంటనే నీరు విడుదల సప్లైఊచేయాలని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే నీరు విడుదల చేయకుంటే గురువారం రాస్తారోకో చేస్తామని రైతులు హెచ్చరించారు.

## ఎస్సీ వర్గీకరణ సాధనకై అలుపెరగని పోరాటం చేస్తాం



**నెల్లూరు టౌన్, డిసెంబర్ 13, ప్రభాతవార్త** ఎస్సీ వర్గీకరణ కోసం నిరంతరం అలుపెరగని పోరాటం చేస్తామని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల జిల్లా ఇన్‌ఛార్జి సూరిపాక వాసుదేవరావు మాదిగ పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద కృష్ణ మాదిగ ఆదేశానుసారం బుధవారం జిల్లా కేంద్రమైన నెల్లూరులోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవనం నందు ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల జిల్లా ఇన్‌ఛార్జి సూరిపాక వాసుదేవరావు మాదిగ, ఎంఎస్పీ జిల్లా కన్వీనర్ పందిటి అంబేద్కర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ సూరిపాక ఉదయ్ కృష్ణ మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అంశంపై గత 30 సంవత్సరాలుగా అలుపెరగని పోరాటాలు చేస్తున్న నేపథ్యంలో గత నెల 11వతేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన మాదిగల విశ్వరూప మహాసభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని ప్రకటించిన విషయం తెలిసిందే అన్నారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోఅధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం కానీ ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం తదితర పార్టీలు నోరు తెరవకపోవడం చాలా బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రెండు పార్టీల వైఖరి ఏమిటో ఇప్పటికైనా తెలపాలని అదే విధంగా ఈ మధ్య కాలంలో నెల్లూరు జిల్లా కేంద్రంలో దళిత మహిళా అధికారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తీరు చూస్తే ఇది కేవలం దళిత అధికార కాబట్టి అహంకారంతోనే మాట్లాడారని తక్షణమే ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇందుకు భిన్నంగా జరిగితే జిల్లా స్థాయిలో బలమైన పోరాటం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా కోకన్వీనర్ కోళ్లగట్ల రమేష్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా గౌరవ అధ్యక్షులు గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఎస్పీ మహిళా ఇన్‌ఛార్జి గేరా జానకి మాల, ఎంఎస్పీ సీనియర్ నాయకులు తాళ్లూరి శేషయ్య మాదిగ, తాటిపర్తి లక్ష్మయ్య మాదిగ, బద్దెపూడి వివేక్ మాదిగ, ఏసుపోగు జయరాజ్ మాదిగ, చిదదల శ్రీనివాస్ మాదిగ, ఏ.వేణు మాదిగ, కత్తి శివయ్య మాదిగ, మహిళా నేత వడ్లపల్లి రమణమ్మ మాదిగ, చిదదల పెంచలయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రగతే టీడీపీ ధ్యేయం

**నెల్లూరు, డిసెంబర్ 13,ప్రభాతవార్త-వైద్యం** నారా చంద్ర బాబునాయుడు వేసే ప్రతి అడుగు కూడా ప్రజల ప్రగతి ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని టీడీపీ మాజీ మం త్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. బుధవారం నారాయణ మెడికల్ కళాశాలలో బాబు షూరిటీ, భవష్యత్తుకు గ్యారంటీ విస్తృత స్థాయి సమీక్ష సమావేశంలో డివిజన్ వైస్ ప్రెసిడెంట్లకు నారాయణ దిశా నిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వారి సమస్యల పరిష్కా రమే లక్ష్యంగా 2024 ఎన్నికల్లో టీడీపీ విజయమే నినాదంగా ప్రతి అడుగు ప్రజల వైపు పయనించాలని ప్రధానంగా బాబు షూరిటీ భవ్యిత్తుకు గ్యారంటీ, టీడీపీ



మేనిఫెస్టో, సూపర్ సిక్స్ పథకాలను వారికి క్షుణ్ణంగా వివరించారు. వీటన్నింటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారికి దిశానిర్ధేశం చేశారు. నగర నియోజకవర్గ పరిధిలోని 28వ డివిజన్లలో ఎక్కడా ఏ సమస్య ఉన్న టీడీపీ ఆధ్వర్యంలో అక్కడికక్కడే పరిష్కరించేలా చూడాలని, చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ అవిశ్రామంగా కృషి చేయాలన్నారు. నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ళ విజేతరెడ్డి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ సెస్ బకాయిలపై ప్రత్యేక దృష్టి

**కోవూరు, డిసెంబరు 13ప్రభాతవార్త :** జిల్లాలో గ్రంథాలయ సంస్థకు ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 69.69 కోట్లు సెస్ బకాయిలు రావాల్సి ఉందని గ్రంథాలయ చైర్మన్ డి. శారద అన్నారు. కోవూ రులోని శాఖా గ్రంథాలయ నూతన నిర్మాణ భవనాన్ని బుధవారం ఆమె గ్రంథాలయ జిల్లా కార్యదర్శి కుమార్‌రాజాతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ జిల్లాలో నెల్లూరు మున్సిపాలిటీ



నుంచి 32.69 కోట్లు గ్రంథాలయ సెస్ బకాయిలు రావాల్సి ఉందన్నారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ఇతర మున్సి పాలిటీలు, పంచాయతీల నుంచి 37 కోట్లు రావాల్సి ఉందన్నారు. జిల్లాలో ఉదయగిరి, జలదంకి, కోవూరు మండలాల్లో నూతన గ్రంథాలయ భవన నిర్మాణ పనులు ప్రస్తుతం జరుగుతున్నాయన్నారు. కోవూరు శాఖా గ్రంథాలయ నూతన నిర్మాణ భవనాన్ని నాణ్యతగా అందరినీ ఆకట్టుకునే విధంగా నిర్మాణ పనులు చేపట్టిన కోవూరు ఏఎంసీ ఛైర్మన్ రాధాకృష్ణారెడ్డిని ఈ సందర్భంగా ఆమె ప్రత్యేకంగా అభినందించారు. త్వరలో అన్ని నిర్మాణ పనులు పూర్తి చేసుకుని నూతనంగా కడుతున్న భవనాలను ప్రారంభించేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో గ్రంథాలయాలకు మొత్తం 122 మంది ఉద్యోగులు కావాల్సి ఉండగా.. ప్రస్తుతం 40 మంది మాత్రమే ఉన్నారని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రాధాకృష్ణారెడ్డి ఈ భవనాన్ని పూర్తి చేసేందుకు నిధులు అవసరమని, వాటిని వెంటనే విడుదల చేస్తే నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తిచేస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ జె. సురేంద్రరెడ్డి, శ్రీనివాసులురెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా ఆమెను శాలువాతో ఘనంగాకోవూరు ఏఎంసీ ఛైర్మన్ రాధాకృష్ణరెడిసత్కరించారు.

## 1.35 కోట్ల వ్యయంతో రోడు నిర్మాణానికి శంకుస్థాపన

**కోవూరు, డిసెంబరు 13ప్రభాతవార్త :** కోవూరు మండలం పోతిరెడ్డి పాలెంలోని జాతీయ రహదారి నుంచి ఊరిలోకి వెళ్లే ప్రధాన రహదారి నూతన నిర్మాణానికి బుధవారం గ్రామ సర్పంచ్ నలుబోలు శ్రీవాణి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ ముఖ్యమంత్రి జగన



మోహన్‌రెడ్డి ఇస్తున్న సహకారం కోవూరు నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో పయనింపజేసేలా శాసనసభ్యులు ప్రసన్నకుమార్‌రెడ్డి ఇస్తున్న ప్రోత్సాహంతో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా జరిగాయన్నారు. ప్రస్తుతం ఈ రహదారి నిర్మాణానికి ఇంత పెద్ద ఎత్తున1.35 కోట్ల నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ ఛైర్మన్ ఎన్. సుబ్బారెడ్డి, జొన్నవాడ దేవస్థానం పాలకమండలి సభ్యురాలు సుప్రజ, మండల సేవాదళ్ కన్వీనర్ మల్లికార్జున, హైటెక్ ఫార్మా అధినేత రమణారెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు శ్రీనివాసులురెడ్డి, జానా గౌడ్, అల్లంరాజా, మురళీ, జి. సుజనీ, భవాని, దొడ్డంరెడ్డి సుజిత్‌రెడ్డి, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా సాంప్రదాయబద్దంగా పూజలు నిర్వహించి నిర్మాణ పనులు ప్రారంబి

## లక్ష మందితో మాటామంతి కార్యక్రమం ప్రారంభం

**నెల్లూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి లక్ష మందితో మాటామంతి కార్యక్ర మాన్ని బుధవారం నియోజకవర్గ పరిధిలోని బీవీనగర్ నుండి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన బీవీ నగర్‌లోని పలు దుకాణా ల్లో ప్రజలను పలకరిస్తూ



ముందుకు సాగారు. ప్రతి ఒక్కరి దగ్గరకు వెళ్లి తాను తెలుగుదేశం పార్టీ నుండి పోటీ చేస్తున్నానని, సైకిల్ గుర్తుపై ఓటు వేసి 2024 సార్వత్రిక ఎన్నికల్లో తనను ఆశీర్వ దించాలని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కోరారు.

## నలుగుకార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేకపాటి

**చేజర్ల, డిసెంబర్13, ప్రభాతవార్త :** చేజర్ల మండలం బోడిపాడు వైసిపి నాయకుడు బోయళ్ళమాలకొండారెడ్డి కుమార్తె ప్రజ్వలారెడ్డి వివాహ నలుగు కార్యక్రమానికి హాజరై నూతన వధువును ఆత్మకూరు ఎమ్మెల్యే మే కపాటి విక్రమ్‌రెడ్డి బుధవారం ఆశీర్వదించారు. ఈసందర్భంగా బోడిపాడు గ్రామానికి వచ్చిన విక్రమ్‌రెడ్డిని బోయిళ్ళ మాలకొండారెడ్డి దంపతులు సాదరంగా ఆహ్వానించారు. ఈకార్యక్ర మంలో ప్రజా ప్రతినిధులు , వైసిపి నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

